హార్డువేర్ & మెటల్ యిండస్ట్రీస్ కంపెనీ,
HAUZ QAZI DELHI. 30, Clive St., Calcutta.
ఐరన్ టబర్ & పాడ్‌బోట్టు, ఆల్ డ్రాప్సు, కీట్లు, గొలుసులు, స్క్రూ డ్రైవర్లు, సుత్తెలు, రెంచీలు, స్పానర్లు, వైసులు, ఊలులు, స్లైయిన్ ఐరన్‌లు, హాక్ సా బ్లేడ్లు, ఐరన్ స్టడ్ పైప్ ఫిట్టింగులు.
అన్నిరకాల కట్టడపు పరికరములు, పనిముట్లు నవ్వయి చేయబడును.
వివరములకు వ్రాసి కనుగొనవచ్చును.

Reg. No. 1118 విడిప్రతిక ఆణ్ణర.

ఆంధ్రపత్రిక

315994

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, SATURDAY, 17-6-1944 No 67

బాపాలాల్ అండ్ కో.,
శ్రేష్ఠమయిన వజ్రములు
చాల తక్కువధరలకు లభించు స్థలము.
రామకోటి బిల్డింగ్సు, రత్తన్‌బజార్, మదరాసు.

పంచమసేన టెర్నీ చుట్టు ముట్టెను

అక్వాపెండెంటోను జర్మనులు ఖాళీచేశారు

బర్లిను, జూను 15:

బోల్సెనా తటాకానికి 10 మైళ్ల ఉత్తరములో గల అక్వాపెండెంటో అను పట్టణమును జెర్మనులు ఖాళీచేశారని జర్మను వార్తాసంఘం దెలిపెను.

ఓర్వీటో ఆక్రమణ

మధ్యధరా మిత్రయుద్ధ కార్యాలయ ప్రకటన యిలా చెబుతున్నది:

మిత్రసేనలు ఓర్వీటోను ఆక్రమించి యుద్ధరంగం పొడుగునా ముఖ్యవిజయాలు సాధించినట్లు నేటిప్రకటన దెలిపెను.

ఇటలీలో మిత్రసేనలపై శత్రుసేనలు జూపిన ప్రబల నిరోధం మూణ్ణాళ్ల ముచ్చటగా మాత్రమే వెలిసింది.

ఆడ్రియాటిక్ తీరానయింకా ఎక్కువ మిత్రసేనలు యిప్పుడు సాలైనవది దాటియున్నవి. అగ్రసేనలు అక్విలాను ప్రవేశించెను. మధ్యరంగం మిత్రసేనలు నార్నీని ఆక్రమించి నాక టెర్నీని చుట్టుముట్టుతున్నవి. ముఖ్యమైన రోడు కేంద్రమైన ఓర్వీటో మిత్రవశమయ్యెను. 74 వ రస్తానుండి శత్రువు పూర్తిగా తరిమివేయబడి కోస్తాప్రదేశంలో మిత్రసేన యింకా పురోగమిస్తున్నది.

టెర్నీని చుట్టు ముట్టిరి

రష్యనులు టెర్నీని చుట్టుముట్టినట్లు ప్రకటన దెలుపుచున్నది. రాయిటరు

చెర్బోర్గ్ ద్వీపకల్పాన్ని వేరుచేయడానికి మిత్రవ్యూహం

నాజీ పలాయన మార్గాలకు ప్రమాదస్థితి



సారథిలేని విమానాలు

ప్రయోగిస్తున్నారు

లండను, జూను 16: బ్రిటనుపై జర్మనులు 'సారథి' లేని విమానాలను ఉపయోగించుతూ వున్నారని నేడు కామన్స సభలో హెర్బర్టు మారిసన్ గారు తెలిపినారు. రాయిటరు.

'ఫ్రాన్సులో కాలుతొక్కి నిల్వగలిగాము'

వాషింగ్టన్, జూన్ 15:

మిత్రసేనలు ఫ్రాన్సులో కాలు తొక్కి నిల్వగలిగినవనీ, ఫ్రాన్సుకు దాస్యవిముక్తి చేకూరేవరకూ జర్మనీ ఓడిపోయేవరకు మిత్రసేనలు ఆ ఫ్రెంచికోస్తాతుంచి కదలవనీ, ఇప్పటికంటే మరీ భయంకరంగా జర్మనులు ఎదురుదాడులు సాగించవచ్చునని అమెరికను యుద్ధమంత్రి హెన్రీ స్టిమ్సను పత్రికాప్రతినిధుల సమావేశంలో తెలియజేశాడు.

కౌరెంటాన్‌వద్ద శత్రుసేనల విఫలఎదురుదాడులు

లండన్, జూన్ 15: కౌరెంటాన్ ప్రాంతంలోనూ, కౌరెంటాన్‌కు పశ్చిమోత్తర దిశగానూ పురోగమిస్తున్న మిత్రసేనలు మరికొన్ని మైళ్లు ముందుకు పోయినట్లయితే, చెర్బోర్గ్ ద్వీపకల్పాన్ని మిగతా ఫ్రాంచి భూభాగంతో పూర్తిగా వేరుచేసినేయ గలుగుతవని మిత్రరాజ్య 'సుప్రీమ్' కార్యాలయ ప్రకటన తెలియజేస్తున్నది.

కౌమాంట్ బ్రిటిష్‌సేనలవశం

కౌమాంట్‌పట్టణం బ్రిటిష్‌సేనల చేతులలోవున్నదనీ, కౌమాంట్‌కు, లేనోకు మధ్యగావున్న టిల్లీపట్టణం ఇప్పటికీ జర్మనుల స్వాధీనంలోనే వున్నదనీ జర్మన్ విశేషవార్తాసంస్థ ప్రకటన. కౌమోపట్టణానికి దక్షిణంగావున్న ఈ కౌమాంట్‌వద్ద ప్రస్తుతం తీవ్రమైన యుద్ధం జరుగుతున్నదని రాయిటర్ విలేఖరి తెలియజేస్తున్నాడు. ఇక్కడ యుద్ధగమనం సంతృప్తికరంగానే వున్నదని 'సుప్రీమ్' కార్యాలయం ప్రకటిస్తున్నది.

చెర్బోర్గ్‌రేవును నాశనంచేశారా?

చెర్బోర్గ్‌రేవును జర్మనులు మందుగుండులో నాశనం చేసివేశారని నాజీఅధ్వర్యంకింద పని చేసే స్కాండినేవియన్ టెలిగ్రాఫ్ బ్యూరో ఈ రోజు ప్రకటిస్తున్నది.

వివిధరంగాలలో యుద్ధం

నార్మండీలోని వివిధరంగాలలోనూ మిత్రసేనలు శత్రుసేనలలో తలపడుతున్నవని 'సుప్రీమ్' కార్యాలయ 19-వ ప్రకటన తెలియజేస్తున్నది.

చెర్బోర్గ్ రంగం :

చెర్బోర్గ్ రేవునుంచి పలాయనం కావడానికి జర్మనులకు ఒక రహదారి, ఒక రైలుమార్గం మాత్రమే మిగిలివున్నవనీ, వీటిని నరికివేయడానికి అమెరికన్ సేనలు యత్నిస్తున్నవనీ, ఈప్రమాదాన్ని తప్పించుకోడానికి జర్మనులు మరీ ఉధృతంతో ఎదురుదాడులు సాగించవచ్చునని 'సుప్రీమ్' కార్యాలయప్రకటన తెలుపుతున్నది.

ఉత్తరదిశన వున్న జర్మనుసేనల ఈ రెండు ప్రధాన సరఫరా మార్గాలను నరికివేయటం యుద్ధగమనంలో అతి ముఖ్యమైన సంఘటనగా పరిగణించవలసి వుంటుందని 'సుప్రీమ్' కార్యాలయంలోని రాయిటరు ప్రత్యేక విలేఖరి అభిప్రాయం.

చెర్బోర్గ్ ద్వీపకల్పంలో అమెరికను సేనలు కొత్తగా సాగించిన పురోగమనం ఫలితంగా చెర్బోర్గ్‌రేవు మిగతాప్రాంతంతో వేరుకాగల ప్రమాదం ఏర్పడింది. యీ అమెరికనుసేనల అగ్రదళాలకు, రైలు మార్గం రస్తావున్న మిట్టభూభాగానికి మధ్య ఇప్పుడు దూరం 7 మైళ్లుమాత్రమే.

మిత్రసేనలు నింపాదిగా పురోగమిస్తున్నవి కాబట్టి, యీ ఏడు మైళ్లు పోవడానికే కొంతవ్యవధి పట్టవచ్చు.

చెర్బోర్గు ద్వీపకల్ప తూర్పు కోస్తాలో అమెరికను సేనలు పురోగమించినవని మిత్ర కార్యాలయ ప్రకటన. తూర్పు పార్శ్వాన మిత్ర పురోగమనాన్ని అరికట్టడానికి జర్మను టాంకులు తీవ్ర ప్రతిఘటనను సాగిస్తున్నది. శత్రు పెట్రోలు స్టేర్లాపై జరిగిన మిత్రవిమానదాడుల కారణంగా జర్మను పాంజెరుదళాల యుద్ధ సామర్థ్యం కుంటుపడుతున్నదట.

కౌరెంటాన్:

కౌరెంటాన్—మాంటీబోర్గు—కేన్ ప్రాంతాలలో అతిభయంకరమైన యుద్ధం జరిగింది. కౌరెంటాన్ పునరాక్రమణకై జర్మనుసేనలు సాగించిన ఎదురుదాడులను మిత్రసేనలు జయప్రదంగా తరిమివేసినవి. కౌరెంటాను దాటి దక్షిణదిశగా మిత్రదళాలు పురోగమిస్తున్నవి. పట్టణానికి పశ్చిమంగా మిత్రసేనలు వెస్ ఆఫ్లాన్స—బాస్టీ ప్రాంతంవరకు చేరినవి.

కేన్‌రంగం:

కేన్—టిల్లీ ప్రాంతాలలో తీవ్రమైన టాంకుయుద్ధాలు, ఎదురుదాడులు జరుగుతున్నవి.

కేను బాహ్యరక్షణల పశ్చిమభాగంలో బ్రిటిషు కెనడియనుసేనలను ప్రతిఘటిస్తున్న జర్మనుసైనికబలాలు పలచబడిన వని కెనడియను సేనలతో వున్న రాయిటరు ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

ఐతే, కొన్ని బలీయమైన రక్షణస్థానాలు ఇప్పటికీ జర్మనుల స్వాధీనంలోనే వున్నవి.

4 వ పేజీ చూడుడు

టోకియోపై దాడి జరిగెను

అనేక అమెరికనువిమానాలు టోకియో

(2-వ పేజి చూడుడు)

ఫిన్లాండులో భీకరయుద్ధాలు

9 మైళ్ల రష్యన్ పురోగమనం

మాస్కో, జూను 15:

కరేలియను భూసంధి యుద్ధంలో ఫిన్నులు ఎక్కువ సైనికబలాలను నిలియోగించియున్నారు. కుటర్ సెల్కి ప్రాంతంలో బుధవారం రోజున అతి ఘోర యుద్ధం జరిగెను. ఒక సోవియటు దళము మూడు రోజుల పోరాటంలో 3 వేల శత్రు సైనికులను ఆఫీసర్లను హతమార్చెను.

9 మైళ్ల పురోగమనం

రష్యనుసేనలు కరేలియను మధ్యరంగంలో కోర్పికుల్యాను ఆక్రమించినందున యీ ప్రదేశంలో 9 మైళ్లు పురోగమించిరి. రష్యనుల ఉధృతం ఏ మాత్రం తగ్గకున్నందున ఫిన్నులు తమ రిజర్వు సైన్యాలను పోరాటంలో ఉరికించవలసి వస్తున్నది.

ఫినిష్ ప్రకటన

లండను, జూను 15:

ఫినిషురేడియో యీ వార్త యిట్లు ప్రకటించెను. కరేలియన్ భూసంధిలో శత్రు విజృంభణ ఉధృతం ఏమాత్రం తగ్గకుండా సాగెను. కుటర్ సెల్కి, కివెన్న పాసి ప్రాంతుయేకిల వైపు యుద్ధాలు భీకరంగా సాగుచున్నవి. కుటరు సెల్కి వైపున తమ రక్షణ శ్రేణి రష్యనులు కొంత చొచ్చుకొని రాగల్గిరి.

కొహిమాలో ఫిరంగికాల్పులు

మిట్కినా వీధుల్లో తీవ్రయుద్ధం

సింహళం, జూన్ 15: కొహిమారంగంలో శత్రుస్థావరాలపై ఫిరంగులకాల్పులు, మిట్కినాపట్ణ వీధుల్లో తీవ్రయుద్ధం, మోగాంగ్ ప్రాంతాల చిండిట్లు శత్రుసేనలతో తలపడటం - ఇవీ ఇవాళ బర్మా యుద్ధవిశేషాలు.



ఆగ్నేయ ఆసియా కమాండ్ ప్రకటన ఇలా చెబుతోంది: కొహిమారంగంలో గస్తీసేనల సంచలనం కనిపిస్తోంది. ఫిరంగి దళం శత్రుస్థావరాలపై సంక్లిష్టం కురిపించింది కంగ్లాటాంబినుంచి కదిలి సాఫ్ మైనా ఈశాన్యాన కొంత స్థావరంచిక్కించుకొన్నాం. ఉఖ్రుల్‌కు 16 మైళ్లు పశ్చిమాన చావాయ్ తూర్పుగా పోతూన్న ఒక శత్రుశకటదళాన్ని నాశనం చేశాం. లేదా చెదరగొట్టాం.

అగ్రపై యుద్ధవిలేఖరి రేమండ్ టి కెల్లీ ఇల్లా వ్రాస్తున్నాడు: మోగాంగ్ తూర్పున రైల్వేప్రాంతాల చిండిట్లు శత్రువులతో తలపడుతున్నారు. ఇక్కడ గనక చిండిట్లు అడ్డగపోతే శత్రువు ఈ పాటికి మిట్కినా, కౌమేంగ్‌ల పైకి కొత్తసేనల పంపించేవాడు.

అ. ప్రె. యుద్ధవిలేఖరి రాజామణి ఈ విధంగా తెలుపుతున్నాడు: మిట్కినాలో ఇంకా ఘోరయుద్ధం జరుగుతూనే వుంది. రాత్రంబగళ్లూ పేళాపాళాలేకుండా యుద్ధాలు సాగుతూండటంవల్ల మామూలు జనసంచారమే కనిపించడంలేదు. నిన్న తెల్లవారుఝామున పట్టణం వుత్తరాన 800 గజాలు ముందుకు పోయినయి. దక్షిణాన పైనా సేనలు కొంత పురోగమించినయి. మూడు వారాలుగ ఈ రంగంలో శత్రువిమానాలు మచ్చుకైనా యెదిరించటంలేదు. ఒకపైనాసేన పట్టానికి ఒక మైలులోవచ్చి ఆగింది. మరోసేన నదివెంట అడ్డుతీసుకుంటూ అరమైలు ముందుకు వచ్చింది. మోగాంగ్‌లో బయలుదేరిన శత్రువులు పట్టానికి 8 మైళ్లల్లోనే వున్నారు.

చాంగ్లా బాహ్యరక్షణలలో యుద్ధం

బర్మారస్తాపై పోరాటం

చుంకింగు, జూను 15:

చాంగ్లా బాహ్యరక్షణ శ్రేణులవద్ద భీషణయుద్ధం జరుగుతోంది. లాయాంగు నదిని లంఘించ్దామని శత్రుసేనలు వచ్చి భంగపడినవి. కొత్తసేనల తెచ్చి చాంగ్లా ఈశాన్యాన ఆరుమైళ్లలో వున్న కుపాన్ పైకి పురికినయి. చాంగ్లా తూర్పున యీ యాంగుచేరిన శత్రుసేన వెన్నిచ్చింది. యీయాంగు ఈశాన్యదిశనుంచి వాయవ్య దిశవరకు యుద్ధం చెలరేగుతోంది. మంగషెనుంచి తూర్పుదిశగా బయలుదేరిన శత్రుసేన అటకాయించబడినది ఘోర యుద్ధం జరిగాక చియాకింటాంగ్ నుంచి శత్రువులు తరిమివేయబడిరి.

సాల్వీనునది పశ్చిమాన టెంగ్‌చంగ్ ఈశాన్యాన పైనాఅగ్రసేనలు శత్రుసేనలపై కవియుచున్నవి. 10 వేల అడుగుల కొండల దాటి మ్వెలీలోయలో ప్రవేశిస్తున్నారు. టెంగ్‌చెంగ్‌కు ఈశాన్యంగా 40 మైళ్ల లోకి వచ్చేశారు.

ఇక లెడోరస్తా తెరపటానికి ఆట్టే తడవుండదు. బర్మారస్తా తెరవకుండా శత్రువులు కొత్తసేనల దింపి, హుమిన్ కనుమలపై బ్రహ్మాండమైన తిరుగుదాడులు చేస్తున్నారు. బర్మారస్తా పశ్చిమాన టెంగ్‌చెంగ్ 20 మైళ్లే.

తాతా ఉక్కు పరిశ్రమ పట్ల చూపిన వైఖరిని మార్చి మరీ మెలగండి

బ్రిటిష్ వ్యాపారులకు ఆంగ్లపత్రిక హితవు

లండన్, జూన్ 14:

మునుపు తాతా ఈ దేశానికి వచ్చినపుడు తరుణాన్ని దిగజార్చినట్లుగా, ఈ సారి భారతపారిశ్రామికుల ఆగమన సమయంలో దొరికే అవకాశాన్ని జారవిడువరాదని 'ఫైనాన్షల్ టైమ్స్'లో బ్రిటిషు వ్యాపారులకు హితబోధంబడినది. బ్రిటిషువ్యాపారులు సమయానుకూలంగా సామగ్రిని తయారుచేయలేరని అపవాదు ఒకటి వుండెడిది. ఆరోజులు గతించినట్లు భావించుకోవలసినదనీ, భారతపారిశ్రామికాభివృద్ధికి వలయు యంత్రసామగ్రిని తయారుచేసి బ్రిటను యుద్ధానంతరం ఇండియాకు పంపవలెననీ ఆపత్రిక సూచిస్తున్నది. మునుపు జె. యన్. తాతా ఉక్కుపరిశ్రమకు సహాయం అర్థిస్తూ బ్రిటనుకు రాగా, బ్రిటను సహాయం నిరాకరించగా ఇతరుల సాయంతో ఇండియాలో తాతా ఉక్కుపరిశ్రమ ఏర్పడినసంగతిని ఆ పత్రిక బ్రిటిషువ్యాపారులకు జ్ఞాపకం చేసింది.

జపానుపై విమానదాడి

అమెరికను విమానాల సాహసచర్య

వాషింగ్టన్, జూను 15: అమెరికన్ సూపర్ ఫార్ట్రెస్ విమానాలు జపానుగడ్డమీదికి యీదినం దాడివెడలి బాంబుచేసినవి. అవి 20 వ బాంబరుదళమునకు చెందిన విమానాలనియు, ఇండియా, బర్మా, చైనారంగాలలోనుండి జపానుమీదికి వెళ్లినవనియు అమెరికా యుద్ధశాఖ దెలుపుచున్నది.

జపానును అమెరికను విమానాలు బాంబుచేశాయని యుద్ధశాఖగావించిన అతి స్వల్ప ప్రకటన అమెరికా ప్రజలకు అపరిమిత ఆనందము కలుగజేసెను. పెరల్ హార్బరు శత్రువిమానాల దెబ్బలకు నరిమై ఇప్పుడు మనోవ్యథకు పాలైన అమెరికా ప్రజలకు తమ విమానాలు జపానుమీద యీ తెండవతాకిడి సాధించినందుకు ఆనందం కలుగుటలో ఆశ్చర్యంలేదు.

టోకియోపై దాడి జరిగెను

అనేక అమెరికనువిమానాలు టోకియో

(2-వ పేజి చూడుడు)

'ఆగస్టుతీర్మానాన్ని రద్దుచేసే అధికారం నాకు లేదు'

వేవెలుప్రభువుకు గాంధిమహాత్ముడు వ్రాసినలేఖ

బొంబాయి, జూను 16:

వేవెలుప్రభువు రాజప్రతినిధి వాల్చి పుచ్చుకొనినిమ్మట భారత రాజకీయములకు సంబంధించిన వివిధ సమస్యలగూర్చి గాంధిమహాత్ముడు వారికి కొన్ని లేఖలు వ్రాసినట్లు తెలియుచున్నదని యునైటెడ్ ప్రెస్ వారొక వార్త ప్రకటించుచున్నారు. దేశంలోని ఆర్థికరాజకీయ పరిస్థితులగూర్చి తనతోను, కాంగ్రెసు కార్యసంఘ సభ్యులతోను సంభాషణలు జరుప ఆగాఖాను భవనమునకు రావలెనని గాంధిమహాత్ముడు వేవెలుప్రభువుకు ఒక లేఖలో ఆహ్వానం అందచేసిరి. భారత కేంద్ర శాసనసభల సమష్టి సమావేశంలో వేవెలుప్రభువుగారు తమ ప్రథమోపన్యాసం ఒసగినపిమ్మట గాంధిమహాత్ముడు వేవెలుప్రభువుకు ఒకలేఖ వ్రాసిరనియు అందులో ఆగస్టు తీర్మానానికి సంబంధించిన మంచి చెడ్డలను పూర్తిగ

2-వ పేజి చూడుడు

గాంధిజీకి జయకర్ సలహా

రాజప్రతినిధితో నేరుగా ఆలోచించడం మంచిది

బొంబయి, జూను 15:

మహాత్ముడితో జయకరుగారు సమావేశమై సంభాషించి అనంతరకర్తవ్యమును గాంధిమహాత్ముడే నిర్ణయింపబూనుకొనవలెనని వాదించినట్లుగా తెలియుచున్నది. ఇంగ్లాండు ప్రభుత్వముగాని, ఇండియాలోని వైస్రాయిగాని ఆ విషయమై పూనుకొనరు. ఎందుచేత ననగా వారికి యుద్ధ సహాయార్థమై యిండియా నుంచి లభించవలసిన దళాలు, జనంగాని ధనంగాని సమృద్ధిగా లభిస్తూనే ఉన్నది. దేశంలోవున్న పెద్ద రాజకీయ పక్షములు తటస్థంగా ఉండి తోడ్పడకపోయినప్పటికీ, గవర్నమెంటుకు కావలసిన యుద్ధసహాయం లభిస్తూనేఉంది

మహాత్మునితో జయకరుగారు మరొక విషయమును కూడా నొక్కివక్కాణించినట్లు తెలియుచున్నది.

ఇతర దేశనాయకుల అభిప్రాయములను ఇతర మిత్రుల యభిప్రాయములను తెలిసికొను నిమిత్తమై మహాత్ముడు కాలహరణము చేయవలదని కోరిరి. ఎందువల్లననగా దేశములోని వివిధ ప్రముఖుల యభిప్రాయములను ఎర్రవాడలో నుండగా వార్తాపత్రికల ద్వారా మహాత్ముడు చదివి తెలిసికొనుచునే యుండెను. గనుక యిప్పుడు తిరిగి వారందరితో మాట్లాడి వారి అభిప్రాయములను తెలిసికొనవలసిన అగత్యం లేదు. జయకరుగారు చెప్పిన సలహాలను గాంధిమహాత్ముడు శ్రద్ధగా విని పూనాలో మకాముచేసి యుండు కాలంలో జయకరుగారి అభిప్రాయములను బాగా ఆలోచిస్తామన్నారు. గాంధిమహాత్ముడు బొంబాయిలో జూహూవద్ద మకాము చేసియుండినప్పుడు జనులు తండోపతండములుగా ఆయనను సందర్శించుటకై వస్తూఉండేవారు. కాని, యిప్పుడాయన యీ జనసమూహమునుండి తొలగి దూరంగా పూనాలో ఉండడంవల్లగాని, పంచగనిలో ఉండడంవల్లగాని ఆయన ప్రశాంతంగా నిదానంగా సందర్భ విషయము లన్నియు ఆలోచించి ఏదో ఒక నిర్ణయమునకు రాగలడని బొంబాయిలోని ప్రముఖులు తలచుచున్నారు.

ప్రస్తుత యుద్ధపరిణామములు బ్రిటిషు మంత్రివర్గము నెక్కువ ఆకర్షిస్తున్నాయి. భారతదేశ వ్యవహారములు వారి కిష్టము అంతగా మనస్సును ఆకర్షించుటం లేదు.

అదిన్నీగాక, మన పనిపాటలను మనం నిర్విఘ్నంగా చేసుకుంటూవుంటే, మన నిత్యకృత్యవ్యవహారాలకు భంగం లేకుండానే గాంధిమహాత్ముడు కొన్ని అద్భుత మహిమలను చూపించి కార్యం సాధించగలడనే నమ్మకము కలవారుకూడా చాలా మంది మనలో ఉన్నారు. (స్వ. వి.)

మహాత్ముడు పూనాలో రోజంతా మౌనం

పూనా, జూను 15:

మహాత్ముడు పూనాలోఉండే కాలములో రోజంతా మౌనము వహించును. ఆయన ప్రత్యేకంగా ఎవరితో మాట్లాడవలెనని ఎవరిని ఆహ్వానించునో వారితో మాత్రమే సంభాషించును.

బొంబాయినుంచి పూనాకు ప్రయాణం చేయడంవల్ల మహాత్మునకు రక్తపు పోటు అసాధారణంగా హెచ్చినదని డా॥ సుశీలానాయరుగారు నేడు ప్రకటించిరి.

మహాత్ముని కార్యదర్శియగు ప్యారీలాలుగారు పత్రికాప్రతినిధులతో ఇట్లు చెప్పిరి:

మహాత్ముడు పూనాలోమకాముచేయు కాలమందు ఆయన దినమంతయు మౌనంగానే ఉండ్రండ దలంచుకొన్నారు. ఆయన ఎవరినైనా ప్రత్యేకంగా ఆహ్వానించి పబ్లికువ్యవహారములను వేనినైనను మాట్లాడదలంచుకొన్నప్పుడుమాత్రమే అట్టివారితో మాట్లాడును. గాంధిమహాత్ముడు విశేష కాలహరణం లేకుండా పబ్లికు వ్యవహారములకు పూనుకోవలెనంటే, పూనాలో మహాత్ముడు మకాముచేసిన కాలమును సద్వినియోగము చేయవలసి యున్నది.

మహాత్ముడు జూహూలో ఉన్న దినములలో ఆనటి పరిస్థితి చాలా బాగా ఉన్నప్పటికీ, ఆయనగదిలోనికి జనం రాకుండా గది గుమ్మమునకు కాపలాగా

(4-వ పేజి చూడుడు)



అమ్మకం

ఆవిరితో నడుపబడు నాళ్-ప్రాపెల్లుబకెట్ డ్రెడ్జర్ 'పరవనార్' కడలూరుహార్బరులోను, కడలూరుపోర్టు ఆఫీసు వద్ద, కడలూరుపోర్టు ఆఫీసరుగారిచే 1944 ఆగస్టు 15 వ తేదీ ఉదయము 11 గం॥లకు బహిరంగ వేలములో అమ్మబడును.

2. డ్రెడ్జరు 1929 లో నిర్మింపబడినది. దానికొలతలు 17' × 26' × 5' దానికి 1945 జూన్ 18 వ తేదివరకు అనులులోనుండు బాయిలర్ సర్టిఫికెటు కలదు.

మిగతా వివరములకు అమ్మకము మరతులకు పాతకడలూరులోని పోర్టుఆఫీసరుగారికి వ్రాసికొనుడు.

మద్రాసు 14-6-44 } J. M. BALMFORTH, ప్రెసిడెన్సీ పోర్టుఆఫీసరు.

నవభారతి గురుకుల విద్యాలయము, రాజమండ్రి

6-12 సం॥ల బాలబాలికలకు చక్కని వసతిపాఠశాల. ఆంధ్ర మెట్రిక్యులేషన్‌కు తర్ఫీదుచేయబడుదురు. జూలై 3 వ తేదీని తెరవబడును. వివరములకు, ఆరణాబిళ్లలతో వ్రాయండి.

కరస్పాండెంటు.

జాతకఫలములు

జననతేదీ జననకాల ఘడియలుగాని, ప్రస్తుతరించనిమంచి వయస్సులో 2 అరచేతులయొక్క ముద్రలుగాని పంపినచో జాతకునియొక్క ఆయుర్భాగ్యము, కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 25 ఫలములు వ్రాసి రు 2/4/- అయి వి.పి.గా పంపబడును. 5 ప్రశ్నలకు (ఒక జాతకమునకు సంబంధించినవి)గాని ఒక సంవత్సర మాస ఫలములకుగాని రు 1/4/- అ అగును. (తాయెత్తులు గూడ వ్రాయబడును.)

ఆకెళ్ల వెంకటశాస్త్రి,
గోపాలపురం & పోస్టు (వయా) రాజమం. (ఎం. ఎస్. ఎం. రైల్వే) తూ॥ గోదావరిజిల్లా.

తాల్వార్ 'T' కస్తూరి

ప్రశంసా లేఖ

లూథియానాలోని ఆయుర్వేదవైద్యయూనాని హకీముల అసోసియేషన్ ప్రెసిడెంటుగారు తెలిపినది:

"నేను తాల్వార్ 'T' కస్తూరి నా రోగులకు టానిక్ ఔషధములకు చాలకాలమునుండి వాడుచున్నాను. అది శుద్ధమయినది. శ్రేష్ఠమయినది. ఇతర కంపెనీల కోరికపైని లూథియానా మార్కెటునగల అనేక యితర మార్కుల కస్తూరి వాడితిని. కాని అవి యేవియు తృప్తికరముగా గుణమివ్వలేదు."

కర్పూరారిష్ట

అంటువ్యాధుల రోజులలో కలరా, అజీర్ణానికి ప్రశస్తమైన ఔషధం.

వెల రు. 0-12-0. పోస్టేజి రు. 0-9-0

కస్తూరి - కల్ప - రసాయనం

కస్తూరికలిసిన ఔషధం. పైత్యస్, పైఫాయిడ్, ఉష్ణము, స్మారకముతప్పుట, మూర్ఛలు మొదలగువాటికి ప్రశస్తమైనది.

వెల రు. 1-8-0. పోస్టేజి రు. 0-9-0.

KAVIRAJ
N. N. SEN & CO., LTD.,
AYURVEDIC CHEMISTS, DRUGGISTS & PHYSICIANS,
18/1&19, Lower Chitpur Road
CALCUTTA.

రసిరత్న మాత్రలు

ఇంద్రియబలుత్వము కలిగించి ఎంత బలహీనుడ నయినను ఆనందింపజేయును.
10 రోజులకు రూ 2 8: 20 రోజులకు రూ 4 8.
మెడికల్ ప్రొడక్ట్సు 79, వరదాచారిస్ట్రీట్, ఏర్పి, మ. టి., మద్రాసు.

కుష్ఠు, బొల్లి వగైరా

మేహపుష్పులు, సెగ, పక్షవాయువ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

గంటల పంచాంగం

తారణ సం॥ జ్యేష్ఠ బ॥ ద్వాదశి
1944 సం॥ జూన్ 17 శనివారం

శ॥ ద్వా॥ రా 1-46 భర రా 12-47 వర్జ్యం ప 10-58 మొ 12-30 కు.

బ॥ త్రయోదశి జూన్ 18 ఆదివారం ఆ॥ త్ర॥ రా 12 28 కృ॥ రా 12-9 వర్జ్యం ప 12-28 మొ 2-2 కు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ జ్యేష్ఠ బ॥ ద్వాదశి
శనివారము

ఆంధ్రవైద్యపట్టములపై విచక్షణ

ఆంధ్ర వైద్యపట్టభద్రుల స్థితి దిన దిన గండముగ నున్నది; శిక్షణమునందుగాని, వైద్యవిజ్ఞాన పరిచయమునందు గాని, మదరాసు వంటి ఇతర విశ్వవిద్యాలయముల యాజమాన్యమున నొసగబడుచున్న వైద్యవిద్యకును ఆంధ్రవిశ్వవిద్యాలయ యాజమాన్యమున నున్న వైద్యకలాశాలయం దొసగబడుచున్న వైద్యశిక్షణకును ఏ విధమగు భేదమును లేదు. పరీక్షలయందు గూడ వ్యత్యాసము లేదు. అయినను, వైద్య శిక్షణలతో నే విధముగను సంబంధములేని ఇతర కారణములచే, మొదటిరోజులలో ఇండియన్ మెడికలుకౌన్సిలువారు, ఆంధ్రవిశ్వవిద్యాలయ వైద్యపట్టముల నామోదించుటకు నిరాకరించిరి. తరువాత కొన్ని కొన్ని భవనముల నిర్మాణముతో, కౌన్సిలు వారి అలుకతీరి, తుదకు పట్టముల నామోదించిరి. ఆ యవాంతరము తొలగినదని సంతసించుచుండ, సైనిక శాఖయందు, ఆంధ్రవైద్యపట్టభద్రులకు ఇతరులతో సరిసమాన హోదాల నొసగుటకు మొదట కొంత చిక్కుపెట్టిరి. కాని పిమ్మట ప్రభుత్వము వారే ఈ అక్రమమును గమనించి, సవరించి, ఆంధ్రపట్టభద్రులయెడల ఏ విధమగు విచక్షణయు లేకుండ ఇతరులతో సమాన పదవులొసగుట కంగీకరించిరి. దీనితో నిక ఆంధ్ర వైద్య పట్టభద్రుల చిక్కులు తీరిన వని తలచుచుండ, బ్రిటిషు మెడికలు కౌన్సిలు వారిపుడు, ఇండియాలో జరుగు ఎం.ఆర్. సి. పి. ప్రాథమిక పరీక్షలకు ఆంధ్రపట్టభద్రులకు ప్రవేశము నిరాకరించి కొత్తగ మరియొక సమస్యను దెచ్చిపెట్టిరి.

మొదటిరోజులలో ఇండియన్ మెడికల్ కౌన్సిలువారి చర్య సకారణమైనది గావచ్చును, కాకపోవచ్చును. కాని ఆదినుండియు గూడ ఆంధ్ర విశ్వవిద్యాలయ మొసగిన వైద్యపట్టముల నన్నిటిని ఇండియన్ మెడికలు కౌన్సిలువారామోదించుటతో నా వివాదము ముగిసినది. ఈ చర్యవలన, ఆంధ్ర విశ్వవిద్యాలయపట్టములు, ఇతర విశ్వవిద్యాలయ వైద్యపట్టముల కంటె ఏ మాత్రము తక్కువ గాదని యు, సరిసమానమే ననియు, ఇండియన్ మెడికలు కౌన్సిలు నిర్ణయించెను. ఆంగ్ల దేశమునకు బ్రిటిషుమెడికలు కౌన్సిలు ఎట్టిదో ఈ దేశమునకు ఇండియన్ మెడికల్ కౌన్సిలు అట్టిదే. ఈ దేశమునందలి వైద్యపట్టముల ప్రమాణమునకు సంబంధించిన విషయములలో ఇండియన్ మెడికలు కౌన్సిలుదే త్యది నిర్ణయము. ప్రభుత్వముగాని, విదేశములందలి వైద్య పరిషత్తులు గాని వీరి నిర్ణయమునే ప్రమాణముగ పరిగణించవలెను. అందుచే బ్రిటిషు కౌన్సిలు వారి నిర్ణయమును అంగీకరించి, బ్రిటిషు వైద్యపట్ట పరీక్షకు ప్రవేశ మొసగుటలో ఆంధ్రపట్టములపై ఏ విధముగను విచక్షణ గావింపకుండ, ఆమోదించి యుండుట భావ్యము. కాని వారటుల గాక, ఆంధ్ర పట్టభద్రులపై విచక్షణ గావించి, ఎం. ఆర్. సి. పి. పట్టపరీక్షల కనర్హులు నిర్ణయించిరి.

ఇది ఆంధ్రవైద్యపట్టభద్రులకు చాల అన్యాయము. అది యొక్కటే గాదు, ఆ పట్టముల నామోదించిన ఇండియన్ మెడికల్ కౌన్సిలునకు గూడ నిది అవమానకరము. తీనివలన, అనర్హము లగు పట్టములను ఇండియన్ మెడికలు కౌన్సిలు ఆమోదించుచున్న దనియు, వారి నిర్ణయములు సరియైనవి గావనియు, గూడ బ్రిటిషు మెడికలు కౌన్సిలువారు నిర్ణయించి త్రోసివేసినట్లయినది. ఇండియన్ మెడికలు కౌన్సిలుయొక్క ప్రతిష్ఠకిని, గౌరవమునకును గూడ ఇది భంగకరము. ఈ యవమానమును భరించి యూరకొనినయెడల ఈ దేశమునందును, విదేశముల యందును గూడ ఇండియన్ మెడికల్ కౌన్సిలుయొక్క ప్రతిష్ఠ శిథిలమై పోవును. అందుచే, ఆంధ్ర పట్టభద్రులకు జరిగిన అన్యాయమును తొలగించుటకును, తమ గౌరవ ప్రపత్తుల సంరక్షించుకొనుటకును గూడ, ఇండియన్ మెడికలు కౌన్సిలువారు, ఈ విషయమున వెంటనే చర్య గైకొని, తమ నిర్ణయమును బ్రిటిషు కౌన్సిలు వారు మన్నించునటు లొప్పవలసియున్నది. బ్రిటిషు కౌన్సిలువారు, తమ వైఖరిని మార్చుకొన నిరాకరించుచో, ఇండికన్ మెడికల్ కౌన్సిలు అంత నిస్సహాయ మగు స్థితియందు లేదు. ఆంధ్ర విశ్వవిద్యాలయ పట్టముల బ్రిటిషు కౌన్సిలు త్రోసివేసినటులనే, ఈ దేశమున బ్రిటిషు డిగ్రీల నామోదించుటకు ఇండియన్ మెడికల్ కౌన్సిలువారు అనుమతిని నిరాకరించి ప్రతీకారచర్యను గైకొనవచ్చును. కనుక, ఇండియన్ కౌన్సిలు వారు ఆంధ్రవైద్యపట్టభద్రులకు జరుగు అన్యాయమును నివారించుటకు వెంటనే చర్య గైకొనెదరని నమ్మెదము.

సోవియట్ రష్యాలో అమెరికా ఆశ్రయాలు

ఇస్తాన్‌బుల్, (కేబిల్ ద్వారా) జూను 14:

అమెరికా బాంబర్ విమానాల వినియోగార్థం రష్యా ఆశ్రయాలు ఇచ్చినందున అమెరికా రష్యాల పరస్పర సహకార విధానం మరింత సుదృఢమైనదని స్థానికపత్రిక 'వకీవ్' ప్రకటిస్తున్నది. "టెహరాను సభలో స్టాలిన్ రూజవెల్టుల మధ్య సహృదయత ఏర్పడింది. వారి చర్చలు కేవలం మాటలతో ముగియలేదు. అమెరికనులకు నేడు రష్యాలో ఆశ్రయాలివ్వబడినవి. ఇందువల్ల అమెరికా రష్యాల పరస్పర సద్భావం సుస్పష్టంగా వెల్లడియైనది."అని ఆ పత్రిక వ్యాఖ్యానించింది.

అ. యు. పా. ప్ర.

గెస్టెపో అధికారి ఉరితీయబడెను

బెర్నా, జూన్ 15:

గెస్టెపో అధికారి మేజరు జనరలు చర్నరుసఫెంచి దేశభక్తదళాలు పట్టుకొని పాంటార్ లియర్ వద్ద ఉరితీసినవని ఒక స్విస్‌వార్త వెలువడుచున్నది. (రాయిటరు.)

సాయిపన్ దీవిపై యుద్ధం

లండను, జూను 15:

మారియానా ద్వీపసమూహంలో సాయిపన్ దీవిపై మిత్రసేనలు ఇవాళ పునరుదయం దిగ ప్రయత్నించినయి. జపానుసేనలకు మిత్రసేనలకు ఘోరయుద్ధం జరుగుతోంది. ఈ దీవులపై మిత్రవిమానాలు అనేకదాడులు జరిపినయి.

ఆగాఖాన్ భవనంలో గాంధిజీ వినోదాలు

పుట్టిన పండగరోజున ఐస్‌క్రీమ్ తిన్నారు!

ఆగాఖాన్ భవనంలో మహాత్మాగాంధి జన్మదినోత్సవం జరిగింది. 40 ఏండ్లకుతరువాయిగా ఆ నాడు గాంధిజీ ఐస్‌క్రీమ్ పుచ్చుకున్నారు. ఆనాటిదృశ్యాన్ని 'సేవన్ కాల్' లో 'రుసుల్ కునార్' ఇలా అతి మనోహరంగా వర్ణించాడు:

మహాత్మాగాంధి తమ జీవితంలో ఎరగని వస్తువులనేకం పున్నయి. కొన్నింటిని ఇటీవలనే ఆయన ఎరుగును. ఉదాహరణానికి, ఆయన విమానం ఎన్నడూ ఎక్కి ఎఱగడు. రేడియో విన్నాడు గాని, సేవాగ్రామ్‌లో ఇంతవరకు రేడియో సెట్ పెట్టలేదు. గత సంవత్సరం, 40 ఏండ్లకు తరువాయిగా ఆ గా ఖాను భవనంలో మహాత్ముడు మొట్టమొదటిసారి ఐస్‌క్రీమ్ తిన్నారు. ఆనాడు గాంధిజీ జన్మదినం. శ్రీమతి సరోజినిదేవి, మీరాబెన్, ప్యారిలాల్‌గారలు కలిసి ఆనాడు గాంధిగారికి చాలవినోదాలు కల్పించారు. ఈ కల్పన ఆయనకు ముందుగా అణుమాత్రం ఆచూకీ దొరికేది కాదు.

ఆనాటి సాయంత్రం అందరు చలివేస్తున్నట్లు నటించి, ప్రార్థన భవనం లోపలనే జరగవలెనని అన్నారు. నిజంగా తలుపులు మూసివేయ వలసినంత చలి పుట్టినట్లుగా అందరు నటించడం చూచి గాంధిజీకి ఆశ్చర్యం కలిగింది. "ఏమిటిది? నాకేమీ బోధపడటం లేదు. "ఏ మొచ్చింది మీకం తాను? చలి అంటారేమిటి, నాకు బాగా వెచ్చగా వుంటే?" అని ఆయన వ్యాఖ్యానించారు. ఆ మాటికి ప్రార్థనలు భవనం లోపలనే ముగిసినవి ప్రార్థన ఐపోయి, తలుపులు తెరిచేసరికి, మిణుకు మిణుకు మంటూ భవనం వెలుపలి భాగాన్ని ప్రదేశంలో దీపకాంతులు కనుపించినవి. తమ జన్మదినోత్సవ సందర్భమై ఇదంతా జరిగిందని ఆయన గ్రహించుకుని, వెంటనే అడిగారు: "అయి తేమహాబేష్ దేశాయ్ అంత్యక్రియలు జరిగిన తావులో ప్రత్యేకంగా దీపం వెల్గించారు గదా!" వెల్గించారని విని ఆయన చాల సంతృప్తుడై ఒకముందహాసం చేశాడు.

మేకపిల్లల సలామ్!

కొంచెం సేపయిన తర్వాత రెండు మేకపిల్లలను పట్టుకొచ్చి, గాంధిగారి ముందు నిలబెట్టి, వాటిపక్కన మీరాబెన్ మహాత్ముని కొక పన్నాసపత్రం సమర్పించింది అందులోని కొన్ని సంగతులు:

"అయ్యా! నీవు మా అనుంగు సోదరుడివి. మా తల్లికి పెంపుడు కొడుకువు. మనందరం ఒకతల్లిపాలే త్రాగుతున్నాము. మన కుటుంబంలోకంతా నీవే జ్యేష్ఠుడువు. నీ సుగుణములు ప్రశంసనీయములు. మన తల్లిపాలలో చాలభాగం నీవే తాగేస్తున్నావ్. అయినప్పటికీ మాకూ కాసినిపాలు మిగులుతున్నవి. ప్రాణంతో నిల్చివున్నాము. అందుకై నీకు మేము చాల కృతజ్ఞులము." ఈ కథ విని, గాంధిజీకి ఆనందం కలిగింది, మనసు కరిగింది కూడాను.

ఐస్‌క్రీంతో విందు

ఆ తర్వాత పుట్టినపండుగవిందు జరిగింది. ఉప్పునీళ్ల పులుసు, ఖజూర్, కూరలు వగైరాతోబాటుగా ఐస్‌క్రీం తయారైంది. గాంధిజీ ఐస్‌క్రీం తినమన్నారు. అందుకు ఆయన చెప్పిన కారణాలు రెండు. గత 0 ఏండ్లుగా ఆయన అది పుచ్చుకోలేదు మేకపాలే ఆయన నిత్యం సేవిస్తారు. ఐస్‌క్రీమ్ మేకపాలతోనే చాల శ్రమపడి సహచరులు చేశారనీ, 40 ఏండ్లుగాచేయని పనులు ఇంకా చాలా వున్నందున జన్మదినసందర్భంలో ఐస్‌క్రీమ్ కాస్తా పుచ్చుకుంటే ప్రమాదంలేదనిన్నీ శ్రీమతి సరోజినిదేవి గాంధిజీతో వాదించింది.

మహాత్మాగాంధి నవ్వుతూ, 'ఆహా! మనువా! నీవు మూర్తీభవించిన వ్యామోహినివి కదా!" అని ఐస్‌క్రీం కాస్తా నోట్లో వేసుకున్నారు.

బాడ్మింటన్ ఆట

జీవితంలో మొదటిదఫా ఆగాఖాన్ భవనంలోనే గాంధిజీ బాడ్మింటను ఆట ఆడినారు. బాడ్మింటనుకోర్టు వేయడం పూర్తికాగానే. దాని ప్రారంభోత్సవం జరిపి, మొదటి ఆటలో పాల్గొనవలసిందని సహచరులు ఆయనను బ్రతిమాలాడారు. మొదట గాంధిజీ అంగీకరించలేదు. చివరకు ఆటలో దిగారు. సరోజినిదేవికి కుడిచేయి బాగుగా వున్నందున ఆమె ఎడమచేతితో ఆట ఆరంభించింది. ఆమెకెదురు గాంధిజీ. ఆయన కూడా వెంటనే వామహస్తప్రయోగంచేసి, 'ఇదంతా వామాచారంగా వున్నదే' అని వ్యాఖ్యానించారు.

ఈ వామహస్త ప్రయోగంలో గాంధిజీకిగల నైపుణ్యం బహుశోభనదిమందే ఎటులనుదురు. కుడిచేయిని ఉపయోగించినంత సౌలభ్యంతోనే ఆయన ఎడమచేయిని ఉపయోగించగలరు. మొదటి రోజుల్లో, తమకువచ్చిన ఉత్తరాలకు స్వయంగా జాబులువ్రాసే రోజులలో కుడిచేయి నొప్పిపుడితే గాంధిజీ ఎడమచేతితో వ్రాసేవారు.

ప్రభుత్వం జాతీయ దృక్పథ మలవరచుకొనవలెను

వ్రజమోహన్ బిర్లాగారి హెచ్చరిక

కలకత్తా, జూను 15:

"యుద్ధానంతర పునర్నిర్మాణ ప్రణాళిక యేడియైనను జయప్రదము కావలసిన యెడల ఇండియా ప్రభుత్వమువారు యుద్ధ సమయములో ప్రజలయెడల సానుభూతి కలిగియుండు దృక్పథమును, జాతీయ దృక్పథమును అలవరుచుకొను టత్యంతావశ్యకము" అని శ్రీ వ్రజమోహన బిర్లా గారు కలకత్తా భారత వాణిజ్యమండలి ప్రథమ త్రైమాసిక సభలో నధ్యక్షోపన్యాస మొసంగుచు చెప్పిరి

ఇంకను వారిట్లు చెప్పిరి: దేశక్షేమమే వర్తకులక్షేమము. ఈ రెంటికిని అవినాభావసంబంధము కలదు. మన ప్రధాన జాతీయాశయం విజయమున కాంగ్రెసు మహాసభవారికిని, వణిక్ సంఘమునకును యెట్టిభేదాభిప్రాయము ఉదయించియుండ లేదు మనము జాతీయవాదులము, ఉత్కటమగు జాతీయ ఆర్థికక్షేమ వాంఛయే 15 సంవత్సరముల ప్రణాళిక ఆవిర్భావమునకు కారణభూతమయ్యెను.

స్టర్లింగు నిలువలు

ఇదివరకే మన స్టర్లింగు నిలువలు ఒకవేయి కోట్లకు పెరిగినవి. యుద్ధము పూర్తియగు సమయమునకు అవి 1500 కోట్లకు పెరగవచ్చును. అంతర్జాతీయ ఆర్థికస్కీమును అవలంబించుటకు పూర్వము ఈ నిలువలను తిరిగి మనకిచ్చివేయుటకు తగిన యేర్పాట్లు చేయవలసియున్నది. ఇట్టి ఏర్పాట్లు చేయు పరకు అంతర్జాతీయ ఆర్థికనిధి విషయమై భారతదేశమున కట్టి శ్రద్ధాయుండజాలదు. ఈ ద్రవ్యమును తీర్చుటకు ఆంగ్లేయులవలంబింప దలచుచున్న పద్ధతి మనకు యిష్టము కాదు. తమ చేమటను ఓడిచి, కడుపునిండ అన్నం తినకుండ ఈ ద్రవ్యమును భారతీయులు చెల్లించిరి. యుద్ధానంతర అభివృద్ధికి ఈనిలువలు అత్యవసరము. భారత వారిక్రామికాభివృద్ధిని పెంపొందించుటకు వానిని మనము ఉపయోగించుకొన గలిగియుండవలెను.

అ. ప్రే.

భారతదేశంలో వ్యవసాయం

కామన్స్‌లో ప్రశ్నోత్తరాలు

లండను, జూను 15:

భారతదేశంలో జనాభా పెరుగుదల, వ్యవసాయ ఉత్పత్తి ప్రమాణంలో తగ్గుదల, తత్ఫలితంగా కరువుల సంభవం వుంటున్నందున, ఆగ్రనికరీతిని వ్యవసాయాభివృద్ధికి దేశంలో ప్రభుత్వం ఏమేం ప్రయత్నాలు చేసింది? అని కామన్స్ సభలో ప్రయిస్ అడిగిన ప్రశ్నకు ఎమెరీ ఇలా సమాధానమిచ్చెను: "ఇది అసలు రాష్ట్రీయ విషయం. కేంద్రంలో ఇందుకు సంబంధించిన శాఖ వున్నది. వైస్రాయికార్యవర్గంలో కొత్త సభ్యుడు దీని సంగతి విచారిస్తాడు."

ప్రయిస్: "అయితే, కేంద్రానికి ఇందులో ముందడుగు వేయవలసిన బాధ్యత లేదా?"

ఎమెరీ: "నే నిందాక చెప్పిన జవాబులోనే ఈ ప్రశ్నకూ సమాధానం గలదు."

భారత పారిశ్రామిక సంస్థలు: ప్రభుత్వ సహాయం

లండను, జూను 15:

భారతదేశంలో పారిశ్రామిక ఇత్యాది సంస్థలకు వేటికి ఎంతెంత ధనసహాయం ప్రభుత్వం చేస్తున్నదో? అని నేడు కామన్స్‌లో సోరన్సెను అడుగగా, ఎమెరీ ప్రత్యుత్తరంగా ఇట్లనెను: "ఫలానా సంస్థలు అని వాటిని పేర్కొంటేగాని, చెప్పజాలను."

జనరల్ డీగోల్ బ్రిటన్ చేరాడు

లండను, జూను 15:

జనరల్ డీగోల్ ఫ్రాన్సునుంచి బ్రిటనుకు ఈ రోజు తిరిగివచ్చాడు.

ఫ్రెంచిరోస్తాపై దిగగానే జనరల్ డీగోల్ జనరల్ మాంటుగోమరీ కార్యాలయానికి వెళ్లాడని అధికార ప్రకటన. మిత్రులకు పరిస్థితినివరించి బ్రిటిషువారితో ఇతడు దీర్ఘసంభాషణ జరిపాడు. డీగోల్ బాయో పట్టణానికి వెళ్లాడు. వార్సంబీ రిపబ్లిక్ కమిషనర్ ఫ్రాంకోయ్ కూలే ఇతనిని సన్మానించాడు.

ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సమావేశం

ఆహ్వానసంఘాధ్యక్షులు శ్రీ పాలకోడేటి సూర్యప్రకాశరావుగారు ఇల్లా వ్రాస్తున్నారు: ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సమావేశం జూను 25 వ తేదీన రాజమహేంద్రవరం హిందూ సమాజ భవనంలో జరుగుతుంది. దేవనల్ హెరాల్డుపత్రికా సంపాదకులు శ్రీ కోటంరాజు రామారావుగారు అధ్యక్షత వహిస్తారు. కళాప్రపూర్ణ శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహంపంతులుగారు ప్రారంభోపన్యాసకులుగ నంగీకరించారు. ప్రతినిధులకు బసలు భోజనములు ఉచితము. మోటారను హిందూ హోటలు, బుచ్చి అబ్బాయిసత్రములను ఏర్పాట్లు జరిగినవి. ఆంధ్రరాష్ట్ర మందలి పత్రికా రచయితలందరు విచ్చేసి సభను జయప్రదము గావించగోరెదను.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

రాజమహేంద్రవరంలో ప్రారంభోత్సవము

రాజమహేంద్రవరము, జూను 13:

అఖండ గౌతమీ పుష్కరం సందర్భమున ఆంధ్రమహాసభవారు ఏర్పాటుచేసిన అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనమును శ్రీ జయపురం మహారాజావారు బహిర్గతము గావించిరి. ఈ సభకు సర్ విజయగారు అధ్యక్షత వహించిరి.

ఒక కొంపుమీద 500 సంవత్సరముల క్రిందట చెక్కబడిన శ్రీ కృష్ణుని చిత్రమును కడలూరు వాస్తవ్యులగు శ్రీ పి. టి. రాఘవనుగారు ప్రదర్శించిరి. ఈ చిత్రము యొక్క విలువ యింతయని నిర్ణయించుటకు సాధ్యముకాదనుచున్నారు.

రవీంద్రనాథ్ ఠాగూరుగారి "శ్వేత భారతిలో" తయారుకాబడిన బట్టలను బెంగాలు గవర్నమెంటు పారిశ్రామిక శాఖవారు ప్రదర్శించుచున్నారు. డక్కాలో చేతిమగ్గములతో తయారుచేయబడిన చీరెలు, రామదీపావళ్కున్న, చెన్నపురి మద్రాసుప్రభుత్వం పారిశ్రామికశాఖవారు తయారుచేయుచున్న చేతి కాగితములు ప్రజలను ఆకర్షించుచున్నవి.

కమ్యునిస్టు పక్షమునకు చెందిన శ్రీ డాక్టరు యం. వీరయ్యగారు, ఎజ్జిబిషను ప్రదేశములో, స్టాలువారికి, వాలంటీరులకు అనుకూలముగా నుండునట్లు, ఉచితవైద్యశాలను నడుపుచున్నారు.

చిత్రకళా ప్రదర్శనము

అఖండ గౌతమీ పుష్కరోత్సవ సందర్భమున, కమర్షియల్ మ్యూజియము హాలులో, జూను 12 వ తేదీ సాయంకాలము ఆంధ్రమహాసభవారి యాజమాన్యమున ఏర్పాటుచేయబడిన చిత్రకళాప్రదర్శనము యొక్క ప్రారంభోత్సవమును శ్రీ జయపురం మహారాజావారు జరిపించిరి. ఈ ఉత్సవమునకు సర్ విజయగారు అధ్యక్షత వహించిరి.

ఈ ప్రదర్శనములో 40 మంది చిత్రకారులు పాల్గొనిరి. సుమారు 300 చిత్రములు ప్రదర్శింపబడినవి. శ్రీ దేవరకొండ శ్రీరామమూర్తిగారు చిత్రించిన నవ్యసాహిత్య కవుల యాపచిత్రములు, జయపురం సంస్థాన వాస్తవ్యులగు సింహాద్రి మహారాణావారి "బక్రీదు" కె. సేంబుగారి "సంధెవీటికి", అద్దంకి వెంకటేశ్వరరావుగారి "గ్రీష్మబుతువు", అంకాల సుబ్బారావు, వి. వి. భగీరథగార్ల ప్రకృతిచిత్రములు, హెచ్. వి. రామగోపాల్‌గారి రూపచిత్రములు, వరదా వెంకటరత్నంగారి విరహిణి, "సింహాద్రి మహారాణావారి "ఆ మాసము" అను శిల్పచిత్రము చాలా బాగున్నవి.

శ్రీమతులు దిగుమర్తి బుచ్చికృష్ణమ్మ, దామెర్ల సత్యవాణిగార్లు చిత్రించిన చిత్రములనుకూడ ప్రదర్శించిరి.

సుమారు 100-150 సంవత్సరముల క్రిందట చిత్రింపబడిన రాజపుత్, మొగల్, ఆంధ్ర చిత్రములను సుమారు ఇరువది యింటిని కూడ ప్రదర్శించిరి. ఈ 20 చిత్రములలో హుక్కాపీల్చుచు సుఖాసీనురాలై యున్న ఒక రాజకుమారి చిత్రము చాల బాగున్నది. ఈ ప్రాచీన చిత్రములను పెద్దాపురం హవేలి రాజుగారు, పిఠాపురం వాస్తవ్యులగు కామబుషి సత్యనారాయణ వర్మగారు, రాజమహేంద్రవరవాస్తవ్యులగు శ్రీ అన్నవరపు జమీన్ బాబాసాహెబుగారు, కొంప్రోలు జమీందారుగారు, దిగుమర్తివారు, ముత్తంగివారు పంపినారు (స్వ. వి.)

ఒక స్త్రీని పరాభవించినవారి అరెస్టు

మదరాసు, జూను 14:

రాయపేట హైరోడు లాయిడ్సు రోడు కలిసేచోట కృష్ణాంబేట వాస్తవ్యురాలైన ఒక స్త్రీని నిన్నరాత్రి పరాభవించారనే నేరమునకై జనరీశను, కన్నన్, పార్థసారథి అనువారు ముగ్గురిని పోలీసులు అరెస్టు చేసిరి. పారిపోయిన మరి 4 గురిని పోలీసులు వెదకుచున్నారు.

భారతదేశంలో మోటార్ల నిర్మాణము

బొంబాయి, జూను 15:

వాల్‌చందు హీరాచందుగారి మోటారుల నిర్మాణ పరిశ్రమకు మూలధనము సమకూర్చుటకు ఇండియాప్రభుత్వము వారు అనుమతి యొసంగిరి. (అ. ప్రే.)

భారత బాంకుల సంఘ స్థాపన

బొంబాయి, జూను 16:

షెడ్యూలు బ్యాంకుల ప్రతినిధులు మున్నగువారు నేడు భారత వర్తక సంఘ కార్యాలయములో సభ గావించి బొంబాయిలో భారత బాంకుల సంఘము నొకదాని నేర్పరుచువిషయమై విచారించుటకొక ఉపసంఘము నేర్పరిచిరి. ఈ ఉపసంఘమువారికి ఒడంబడిక కుదిరినయెడల వారు సదరు సంఘమున కొకనియమ నిబంధనావళిని తయారుచేయుటకెనని సభవారు కోరిరి. ఈ ఉపసంఘమునకు సర్. ఎచ్. పి. మోడీగారు అధ్యక్షుడుగా నెన్నుకొనబడిరి. అ. ప్రే.

భారత హైకమీషనరు

న్యూఢిల్లీ, జూను 15:

డా॥ సర్ పరంజిపైగారిని ఆస్ట్రేలియాలో ప్రథమ ఇండియా హైకమిషనరుగా ఇండియాప్రభుత్వం నియమించిందని పత్రికాప్రకటన వెలువడుచున్నది.

ఆగష్టు తీర్మానము

(1-వ పేజీ తరువాయి)

చర్చించిరనియు, ఈ తీర్మానము విషయమై తన అభిప్రాయములు ఏ విధంగ వున్నను, తీర్మానాన్ని రద్దుచేయుటకు తనకు న్యాయసమ్మతమగు అధికారంలేదని గాంధిగారు వేవెల్ప్రభువుకు ఆలేఖలో స్పష్టపరచినట్లు తెలియుచున్నది.

ప్రభుత్వోద్యోగులకు లేఖలు

1942 సంవత్సరం ఆగస్టునెలలో జరిగిన అల్లరులు, భారతశాసనసభలో ఈ అల్లరులను గూర్చి సర్ రెగినాల్డుమాక్స్వెలుగారు గావించిన విమర్శ, పార్లమెంటులో ఇండియానుగూర్చి చర్చ జరిగినప్పుడు బట్లరుగారొసగిన ఉపన్యాసము, దేశంలోని ఆహారసమస్య, మహాదేవదేశాయి, కస్తూరిబాయిగార్ల సమాధులున్న ఆగాఖానభవనమును కొనుట మున్నగు వివిధవిషయములను గూర్చి గాంధిమహాత్ముడు ఇండియాప్రభుత్వమునందలి వివిధశాఖల అధికారులతో ఉత్తర ప్రత్యుత్తరములు జరిపిరని తెలియుచున్నది అంతేకాక "1942-43 సంవత్సరంలో జరిగిన అల్లరులకు కాంగ్రెసు బాధ్యత" అను పేరుతో ఇండియా ప్రభుత్వమువారు ప్రకటించిన గ్రంథానికి దాదాపు నూరు పేజీలు పైపు కొకితములుగల సమగ్రమైన ప్రత్యుత్తరం కూడ గాంధిమహాత్ముడు తయారుచేసి ఇండియా ప్రభుత్వమువారికి పంపియున్నారు.

కాపీలు ప్రముఖులకు పంపబడినవి

కాంగ్రెసుపై గావింపబడిన ఆరోపణలకు ప్రత్యుత్తరం, వేవెల్ప్రభువుకు ఇండియాప్రభుత్వాధికారులకు గాంధిగారు వ్రాసిన లేఖలు మొత్తం 250 పేజీలు పైపుకాకితాల ప్రతులను గాంధిమహాత్ముని కార్యదర్శి భారతదేశంలోని పెద్దమనిషి ప్రముఖులకు పంపిరనియు, దానితో పాటు ప్రముఖులు తమ అభిప్రాయములను తెలుపవలెనని కోరబడిరనియు తెలియుచున్నది.

పార్లమెంటుసభలో పాస్యులు ప్రభుత్వగారు కాంగ్రెసునుగూర్చి గావించినఆరోపణలకు ప్రత్యుత్తరమిస్తూ గాంధిమహాత్ముడు వారి కొక లేఖ పంపియున్నారు.

లిన్‌లిత్‌గో ప్రభువుగారు భారతదేశం నుండి వెళలిపోవుసమయంలో వారికి గాంధిమహాత్ము డొక సందేశాన్ని అందజేసిరనియు, వారిఅధికారకాలంలో వారు చేసిన తప్పును వారు గ్రహించునట్లు భగవంతుడు కటాక్షించునను ఆశను మహాత్ముడు ఈ సందేశంలో ప్రకటించెననియు తెలియుచున్నది.

టోకియోపై దాడి

1-వ పేజీ తరువాయి

మీద జయప్రదంగా దాడిజరిపి శత్రువుకు అపారనష్టం కలిగించాయనిన్నీ అతిదూర స్థావరాలనుండి యీ విమానాలు జపానుమీదికి వెళ్లాయనిన్నీ అని బహుశా 30 వేలఅడుగుల ఎత్తున ఎగురుతూ చాలా బరువు బాంబులు పడవేసినవనిన్నీ తనకు సమాచారం తెలిసినట్లు అలబామా ప

T. C. B.

బట్టల వర్తకులందరికి

ఇటీవల టెక్స్టైలుల్ కమిషనరుగారిచే ప్రజురింపబడిన నోటిఫికేషనుండు, 1944 డిసెంబరు నాటి అంతరమునుండుగాని, ప్యాకింగుచేసి, పెన్నుమార్కు వేయబడిన గుడ్డమీదనున్న ధర నిర్ణయించిన దేని అక్షరము గుర్తుండున్న, వరుసబట్టగాని పెన్నుమార్కుగాని లేక రెండుగాని లేక రెండేసి యక్షర గుర్తుండున్నూ, 1944 సంవత్సరము 31 వ తేదీలోగా విక్రయింపవలెనని తెలుపబడెను.

